శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ముక్కంటి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో బుధవారం కోవూరు ఎమ్మెల్యే , తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మహిళా భక్తులకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పసుపు , కుంకుమ, రవిక, గాజులు, పసుపు దారం వాయినం రూపంలో అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. శుభాలు కలిగించే ఆ మహదేవుడు అనుగ్రహంతో రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. సనాతన సాంప్రదాయాన్ని పాటిస్తూ ముక్కంటి ఈశ్వరుని సన్నిధిలో మహిళా భక్తులకు వాయినం అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఔదార్యం పట్ల మహిళా భక్త జనం హర్షం వ్యక్తం చేశారు. ఆలయ పాలక మండలి కూడా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు అదపాల అనీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

డి ఎస్ ఆర్ ట్రస్టులో శారదమ్మ వర్ధంతి



అల్లూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : డిఎస్ఆర్ ట్రస్టులో దేవిరెడ్డి శారదమ్మ 8 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి శాసనసభ్యులు దగుబాటి వెంకటకృష్ణారెడ్డి కి ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథ రామి రెడ్డి ట్రస్టు సిబ్బంది ఘన స్వాగతం పలికారు అనంతరం నెల్లూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో బ్లడ్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి సతీమణి స్వర్గీయ దేవి రెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థం ట్రస్ట్ నెలకొల్పి విద్య వైద్యం శిక్షణ కేంద్రం కళ్యాణ మండపం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందని అన్నారు మెగా రక్తదాన శిబిరంలో అల్లూరు పరిసర ప్రాంతాల నుండి 75 మంది దాతలు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నెల్లూరు డిఎంహెచ్ఓ డాక్టర్ వి. సుజాత డాక్టర్ కట్టా. వెంకటేశ్వర్లు డాక్టర్ కే. సింధుజ డాక్టర్ నవీన్ కుమార్ ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ ఇందుపూరు అనిల్ కుమార్ రెడ్డి ప్రిన్సిపాల్ లతా చౌదరి డాక్టర్ జెట్టి రమేష్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్చార్జ్ బండ్ల రామచంద్రరావు ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

మాజీ మంత్రి కాకాణిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త వైసిపి జిల్లాఅధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బుధవారం వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి నియోజకవర్గ పరిస్థితులపై కాకాణితో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపినేత అన్నపూర్ణ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం కావలి శివాలయంలోని శివపార్వతులను వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో దర్శించుకున్నారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్‌గురుకుల్ ఆయనకు స్వాగతంపలికారు. శివపార్వతులను దర్శించుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరిని చల్లగా కాపాడాలని ఆయన శివపార్వతులను కోరుకున్నారు. ఆయన వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, వైసిపినేతలు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, తోట శ్రీహరి, పేరం వెంకటేశ్వర్లు, అయ్యవారు కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాదరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చందూరెడ్డి, తదితర వైసిపినేతలు పాల్గొన్నారు.

10లక్షల ఎల్ఓసిని సిఎం సహాయనిధిద్వారా అందచేసిన ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త ఇటీవల అనారోగ్యపాలైన సైదాపేట మునిమోక్షిత్ తలసేమియా వ్యాధితో బాధపడుతూ చెన్నై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శస్త్రచికిత్స అవసరమని అక్కడి వైద్యులు సూచించడం జరిగింది. 25లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలియచేశారు. వీరు పేద కుటుంబానికి చెందినవారు కావడంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డినివారు ఆశ్రయించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సిఎం సహాయనిధికి దరఖాస్తుచేయించి చొరవతీసుకోవడంతో సిఎం సహాయనిధినుంచి ఎల్ఓసి ద్వారా 10లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ ఎల్ఓసిని వారికి అందచేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి యోగక్షేమాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే కోరారు.

ఐహెచ్ఆర్పీసీ, హ్యూమన్ రైట్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఫిరోజ్ ఖాన్

నెల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త – వైద్యం మానవ హక్కుల పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పని చేస్తానని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్(ఐహెచ్ఆర్సీ) హ్యూమన్ రట్స్ విభాగ రాష్ట్ర అధ్యక్షుగు పఠాన్ ఫిరోజ్ ఖాన్ వెల్లడించారు. ఐహెచ్ఆర్పీసీ హ్యూమన్ రైట్స్ విభాగానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పఠాన్ ఫిరోజ్ ఖాన్‌ను నియమిస్తూ, కమీషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ హెచ్ఎండీ ముజాహిద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను రాష్ట్ర కన్వీనర్‌గా నియమించిన కమీషనర్ ఫౌండర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, అసమానతలు నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మానవ హక్కులను పరిరక్షిస్తానని ప్రజలకి మానవ హక్కులపై అవగాహన తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

కోలగట్ల వద్ద పెన్నానదిలో విద్యార్థి మృతి



సంగం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త సంగం మండలం కోలగట్ట వద్ద పెన్నానదిలో పదోతరగతి విద్యార్థి యశ్వంత్ గల్లంతు అయ్యాడు. ఆత్మకూరు నుండి స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వచ్చి నదిలో 5 మంది దిగగా అందులో ఒక్కరు గల్లంతు అయ్యారు. మిగిలిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు గాలింపు చర్యలు చేపట్టారు.ఎస్ఐ రాజేష్ నేతృత్వంలో యశ్వంత్ కు గాలింపు చర్యలు చేపట్టారు. యశ్వంత్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

శంభో.. శివ శంభో : ఆలయానికి పోటెత్తిన భక్తులు

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రదాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేకంగా పూలతో ఆకట్టుకునే విధంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాక్షలు, 1600 రుద్రాక్షల పళ్లలో స్వామివారిని ప్రత్యేకంగా అభిషేకించారు అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఒక్కొక్క రుద్రాక్షను ఆలయ ప్రధాన అర్చకులు అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్ గత రెండు రోజులుగా ఆలయంలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో, రుత్విక్కులు సుబ్బయ్య స్వామి, మురళీస్వామి, వంశీ స్వామి, సుబ్బారావు స్వామి, తదితరులు ఉన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఫిబ్రవరి26, ప్రభాత వార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 792 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 59.826టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 108, పెన్నా డెల్టాకు 2480, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.981మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు : భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

వింజమూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త వింజమూరు మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు తలాంటి స్నానాలు ఆచరించి శుభ్రమైన వస్త్రాలు ధరించి శివాలయాలకు వెళ్లి భక్తితో ఆలయ ప్రదక్షిణలు ముగించుకుని ఆ శివ దర్శనం చేసుకున్నారు. శివాలయాల చుట్టూ ముమ్మారు ప్రదక్షిణం గావించి ధ్వజస్తంభ దర్శనతో ఆలయంలోపలికి వెళ్లి నందీశ్వరుని దర్శనంతో తమ తమకోర్కెలను నందీశ్వరుని చెవులలో చెప్పుకొని శివ దర్శనం చేసుకున్నారు. ముందుగా గణపతి మహాశివుడు అన్నపూర్ణాదేవితో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించి తమ తమ కోర్కెలను విన్నవించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఫణి కుమార్ శర్మ విలేకర్లతో మాట్లాడుతూ వింజమూరులోని ఈ ఆలయం సుమారు 175 సంవత్సరాల క్రితం నిర్మించబడిందని ఈ ఆలయానికి ఎంతో ప్రాచీనత ఉందని మహిమానిత్వమైన క్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. ఒకనొక సమయంలో కాశీ నుంచి బయలుదేరిన ఒక సాధువు వింజమూరు ప్రాంతానికిరాగా ఆ సాధువుకు భోజనం సమర్పించేందుకు ఉత్సాహపడిన ఒక కుటుంబం ఇంటిగా వెళ్లగా భోజన సమయంలో ఈ గ్రామంలో శివాలయం ఉందా అని అడిగారు ఆ యజమాని ఈ గ్రామంలో శివాలయం లేదని చెప్పగా శివాలయం లేని గ్రామంలో నేను భోజనం చేయనని చెప్పే ఆకలితో వెళ్లిపోయాడు. కొత కాలానికి ఆ సాధువు కాశీ నుంచి శివలింగాన్ని తీసుకొచ్చి వచ్చి ఇక్కడ ప్రతిష్ఠ చేయించాడు. స్వామివారి కరుణాకటాక్షములతో ఇక్కడ ఆలయ నిర్మాణం జరిగిందని తెలిపారు. కాలక్రమేనా ఆలయం రహదారికి దిగువ భాగంలో ఉండటంతో గ్రామస్తులందరూ కలిసి ఆలయాన్ని రహదారిపైగా ఉండే విధంగా నిర్మించాలని ఉత్సాహంతో విరాళాలు సేకరించి గ్రామస్తులు సహకారంతో నూతన ఆలయ నిర్మాణాన్ని చేపట్టారన్నారు. ప్రస్తుతం ఆలయంలో ఉన్న స్వామివారు భక్తుల కోర్కెలను వింటూ కల్పవల్లిగా తీరుస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆలయంలో ఐదు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన

తెలిపారు. అదే విధంగా సాయంత్రం శివపార్వతుల కళ్యాణం వెంగల రెడ్డి వెంగమ్మ, బసిరెడ్డి, పద్మ దంపతుల ఉభయకర్తలుగా కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా దర్శించే విధంగా ఏర్పాటు గావించారు. అదే విధంగా సాయంత్రం స్వామివారు గ్రామోత్సవానికి బయలుదేరేందుకు నంది వాహన సేవను చేసేందుకు గని, చిన్న కోటి లింగం కుమారుడు గని కోటేశ్వరరావు ఉభయ దాతగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తగా పొన్నూరు ప్రకాశం వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు పునీతులు కాగలరని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శనకు విశేష స్పందన

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్ర సీడ్స్ గోదాము సమీపంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గునుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శనను రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 45 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను ట్రైనీ డీఎస్పీ శివప్రియ, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు వచ్చి జాకీలను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ప్రకాశం, చీరాల, బాపట్ల జిల్లా తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఉత్సాహంగా రావడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న రైతు సమన్వయ సంఘాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.

– విజేతలు వీరే : .కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్రా సీడ్స్ సమీపంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గునుపాటి తులసి రామిరెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో రైతు సమన్వ కమిటీ సహకారంతోనిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు ప్రశాంతంగా ముగిశాయిరాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు ప్రదర్శనలో మొదటి బహుమతిని ఎన్. వెంకట కృష్ణ చౌధరి సహకారంతో అల్లూరికి చెందిన ఎస్ఎస్ బ్రదర్స్ ఎడ్ల జట్టు విజేతకు రూ. 50 వేలు, నగదు, భారీ కప్పు అందజేశారు. అదేవిధంగా రెండవ బహుమతి గునుపాటి భూపేష్‌రెడ్డి సహకారంతో తూర్పుగోదావరి జిల్లా కూర తేజ చౌదరి గుమ్మలేరు ఎడ్డజట్టు కైవసం చేసుకుంది విజేతకు రూ. 40 వేలు, భారీ కప్పును అందజేశారు. మూడవ బహుమతి షేక్. జాఫర్ సహకారంతోకోవూరుకు చెందిన

విజేతలకు భారీస్థాయిలో నగదు , కప్పుల పంపిణీ
రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత ఎస్ఎస్ బ్రదర్స్ అల్లూరి ఎడ్ల జట్టు

చెన్నకేశవ స్వామి ఎడ్ల జట్టు. రూ. 30 వేలు, భారీ కప్పునుకైవసం చేసుకుంది . నాల్గవ బహుమతిని పొట్టేపాలెంకు చెందిన వరసిద్ధి వినాయక స్వామి ఎడ్ల జట్టు కైవసం చేసుకుంది కౌశల్య డెయిరీ ఫామ్ అధినేతలు రూ. 20 వేలు, కప్పును అందజేశారు. ఐదవ బహుమతి బట్టేపాడు వేణురెడ్డి జ్ఞాపకార్థం వీరారెడ్డి రూ. 10వేలు విజేత అల్లూరికి చెందిన జరుగుమల్లి సాయి గౌతమ్ ఎడ్ల జట్టు కైవసం చేసుకుంది . ఈ కప్పులను మిత్ర సీడ్స్ అధినేత గునుపాటి మిత్రారెడ్డి సహకారంతో విజేతలకు అందజేశారు. ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

ఆలయాభివృద్ధికి కృషిచేస్తా- ఎమ్మెల్యే

వలేటివారిపాలెం ఫిబ్రవరి 26,ప్రభాతవార్త వలేటివారిపాలెంలోని శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయాభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన శ్రీసా స్వామివారి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ఆలయ భక్తబృందం సభ్యులు ఎమ్మెల్యేని సాధరంగా ఆహ్వానించారు.శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండల తెదేపా అధ్యక్షులు, మాదాల లక్ష్మినరసింహం గ్రామ తెదేపా నేతలు వలేటి మధు, సీనియర్ అడ్వకేట్ వలేటి శ్రీధర్‌నాయుడు,కొంకా రమేష్,వలేటి నరసింహం,సొసైటీ నరసింహం,కాకుమాని హర్ష,గుత్తా కొండయ్య,కాకుమాని మాల్యాద్రి,గుత్తా మహేశ్వరరావు, మన్నం మాధవరావు,కాకుమాని ఆంజనేయులు,గుత్తా తిరుపతయ్య తదితరులు ఆలయ అభివృద్ధి ఆవశ్యకతను ఎమ్మెల్యేకి వివరించారు.స్వామివారిని వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలోని పలు గ్రామాల భక్తులు దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలిపారు.స్వామివారిపై భక్తివిశ్వాసాలతో పూజిస్తే సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు.గర్భగుడిపైగల గోపురాలు కుడ్యసంపద పాడైపోయాయన్నారు.గుడిలోని ఇతరత్రా స్వామివారలకు గల ప్రత్యేక వసతి సదుపాయం సైతం అసౌకర్యంగా ఉందన్నారు. వర్షానికి ఆలయమంతా జలమయం అవుతుందని వివరించారు.ఈ మేరకు ఎమ్మెల్యే పరిశీలించారు.ఇతర ప్రాంతాల ఆలయాలలో లేని కొన్ని ప్రత్యేకతలను ఈ ఆలయంలో ఎమ్మెల్యే గుర్తించినట్లు సమాచారం.

ముందుగా కమిటీవేద్దాం : ఆలయాభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ఆలయ అభివృద్ధికి పాలకమండలి ఏర్పాటుతో ముందుకు పోదామని వివరించారు.ఆలయ అభివృద్ధికి దాతలతోపాటు దేవాదాయశాఖతోపాటు ప్రభుత్వం సహకారం తీసుకుందామని తెలిపారు.ప్రాధమికంగా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కార్తీక్ తెదేపా అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం,దామా మల్లేశ్వరరావుతోపాటు పలువురు తేదేపా నేతలు తదితరులు ఉన్నారు.

వైస్‌ఛాన్స్‌లర్ల రాజీనామాలపై కూటమి ప్రభుత్వ కుట్రలకు ఆధారాలు

పాత్రికేయ సమావేశంలో బహిర్గతం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త శాసనమండలిలో విద్యారంగ సమస్యలపై ప్రస్తావించగా కూటమి ప్రభుత్వ సభ్యులు మూకుమ్మడిగా తమపై దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. శాసనమండలిలో కూటమి ప్రభుత్వ సభ్యుల తీరు బాధాకరమన్నారు. తమపై ఎలాంటి దాడులు చేసిన.. ప్రజా సమస్యలపై గళమెత్తడంలో వైయస్ఆర్సీపీ ఎప్పటికీ వెనకడుగు వేయదని తెలియజేశారు. అలాగే తాను టీచర్ ఎమ్మెల్సీగా విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించడంలో ఎక్కడ వెనక్కు తగ్గేది లేదన్నారు. రాజ్యాంగబద్ధమైన వైస్ ఛాన్సర్ల వ్యవస్థలో కూటమి ప్రభుత్వం వేలు పెట్టి ఉన్నత విద్యా మండలి విలువలను, బజార్లో పెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే 17 మంది వైస్ ఛాన్స్‌లర్లను బెదిరించి ఒత్తిడి చేసి వారి చేత రాజీనామాలు చేయించారని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో నియమించే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లను అర్ధాంతరంగా తొలగించడం మంటే.. ఉన్నత విద్యా వ్యవస్థను అపహాస్యం చేయడమేనన్నారు. ఈ విషయంపై శాసనమండలిలో తాను మంత్రి నారా లోకేష్‌ను ప్రశ్నించినప్పుడు.. నాపై టిడిపి సభ్యులు దాడి చేసే ప్రయత్నం చేశారని అన్నారు. నేను బయట పెట్టిన విషయాలపై ఆధారాలు చూపాలని మంత్రి లోకేష్ అడిగారని అన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఈ సమావేశం ద్వారా బయట పెడుతున్నామని తెలిపారు. వైస్ ఛాన్సర్లను బెదిరించడం.. వారిపై దాడి చేసే ప్రయత్నం చేయడం వంటి వాటికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. వైస్ ఛాన్సులర్లు తమ పదవులకు రాజీనామాలు చేసే సమయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆదేశాల మేరకే తాము రాజీనామా చేస్తున్నట్లు తెలియజేసిన లేఖలను విడుదల చేశారు. వైస్ ఛాన్సర్ల పై దాడి, విసీలపై రాజీనామాల ఒత్తిడి.. అంటూ పత్రికల్లో వచ్చిన కథనాల పేపర్ కటింగ్ లు, మిగిలిన ఆధారాలన్నిటిని మీడియాకు అందజేశారు. వైస్ ఛాన్స్‌లర్ల పై కూటమి ప్రభుత్వం చేసిన బెదిరింపులకు ఇదే ప్రత్యక్ష సాక్షాలన్నారు.

రేపు శాసనమండలిలో మండలి చైర్మన్‌కు ఈ ఆధారాలు అందజేసి జ్యుడీషియరి విచారణ జరిపించాలని కోరుతామన్నారు.

కాళేశ్వర సన్నిధానంలో ఎస్పీ కృష్ణ కాంత్ దంపతులు

కొడవలూరు, (విడవలూరు), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండలంలోని గండవరం గ్రామంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతి ఉదయ కాళేశ్వరి స్వామికి మహాశివరాత్రి సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ కుటుంబ సభ్యులతో కలిసి మహా శివుని దర్శనం కోసం రావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ శ్రీ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆహ్వానం పలికి ఆలయ అర్చకులుచే వేద ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బండి శాంతయ్య, ఆలయ చైర్మన్ ఆలం మాలకొండయ్య, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హరహర మహాదేవా అంటు మారుమ్రోగిన శివక్షేత్రాలు

బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శివరాత్రి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతు కనిపించాయి. ఉదయం నుండి బుచ్చిరెడ్డిపాళెంలోని శివాలయంలో స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఫణికుమార్ స్వామి,సురేష్‌స్వామి వారు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున ఉపవాసాలున్నారు.రాత్రికి స్వామి వారికి లిగ్భోవ కాల సమయంలో శివలింగానికి లిగ్భోవ కాల పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

N.B.K.R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(AUTONOMOUS)
Affiliated to JNTUA, Anantapuramu
Accredited by NAAC with 'A' Grade
Courses Accredited by NBA under TIER-1
VIDYANAGAR - 524413, TIRUPATI - Dist. (A.P)
Estd : 1979
www.nbkrist.org Ph: 8985382247, 8985159547
FACULTY RECRUITMENT
EAPCET CODE NBKR
Applications are invited for the posts of
Professors, Associate Professors, Assistant Professors in

CSE, AI & DS	M.Tech/Ph.D
ENGLISH, PHYSICS	PG/Ph.D

Detailed resumes along with copies of relevant certificates and passport size photograph should be sent by e-mail on or before 14-03-2025.
Vidyanagar 24-02-2025
e-mail jobs@nbkrist.org
CORRESPONDENT

ఘటిక సిద్ధేశ్వరంలో ఎమ్మెల్యే కాకర్ల ప్రత్యేక పూజలు

సీతారామపురం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి,నల్లమల అటవి ప్రాంతంలో స్వాయం భూగా వెలసిన ఇష్ట కామేశ్వరీ సమేత ఘటిక సిద్ధేశ్వరం శివాలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శివరాత్రి పురస్కరించుకొని పాలాభిషేకం చేశారు. భక్తి శ్రద్ధలతో అర్చకుల వేదమంత్రోచ్చరణ నడుమ అభిషేకాలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రధానర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ప మాట్లాడుతు అగస్తమహర్షి తపస్సును మెచ్చి ఘటిక సమయంలో ప్రత్యేక మైన మహాముని చేతులు మీదుగా వివాహం ఆడిన దంపతులేఇష్ట కామేశ్వరి,ఘటిక సిద్ధేశ్వరస్వాములుగా పిలువబడుతున్నారని ఆయన చెప్పారు.శ్రీశైలానికి దక్షణ ముఖద్వారం ఘటిక సిద్ధేశ్వరం అని శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న పుణ్య ఫలం ఘటిక సిద్ధేశ్వరుడ్ని దర్శిస్తే వస్తుందని ఆయన తెలిపారు.అనంతరం సీతారామపురంలోని ఎల్‌విఆర్ కళాశాల నందు కూటమి నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ ఆటోడ్రైవర్ నాగేంద్రబాబు మృతి

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : కావలిమండలం జువ్విగుంటపాలెం గ్రామానికి చెందిన నాగేంద్రబాబు (29) వివిధ వైద్యశాలల్లో చికిత్సపొందుతూ మెరుగైన వైద్యంకోసం తిరుపతి సిమ్స్‌వైద్యశాలకు తరలించారు. అయనకు అక్కడ శస్త్రచికిత్స చేశారు. సిమ్స్‌వైద్యశాలలో మృతిచెందినట్లు నాగేంద్రబాబు భార్య జ్యోత్స్న కావలి రూరల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం ఫిర్యాదుచేశారు. రూరల్ ఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

మెట్టా చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం బ్రహ్మదేవంలో భారీ అన్నదానం

ముత్తుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండలంలోని బ్రహ్మదేవంలోని శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ కైలాసనాథేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా తాళపూడికి చెందిన దివంగత నాయకుడు మెట్టా చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం తన కుమారుడు వైకాపా మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ప్రతి ఏటా మా గురువైన మెట్టా చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి ఏటా 1500 మందికి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కన్వీనర్ దగ్గరుండి వచ్చిన భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ భోజనం, ప్రసాదాలను ఆయన చేతులు మీదుగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఆయన వెంట కట్టా సుబ్రమణ్యం, జడ్పిటిసి బందిల వెంకట సుబ్బయ్య, అగ్ని, జమాలు, సుధీర్, భూపాల్, బ్రహ్మదేవం యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చంద్రశేఖర్ స్వామికి, జగదీశ్వరికి కల్యాణోత్సవం

ముత్తుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : ముత్తుకూరు మండలంలోని పంటపాలెం పంచాయితీలో శివరాత్రి పర్వదినం సందర్భంగా చంద్రశేఖర్ స్వామి, జగదీశ్వరి అమ్మవారికి అత్యంత వైభవంగా కల్యాణోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కల్యాణం ఉభయకర్తలుగా మండల పార్టీ టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి దంపతులతో పాటు పల్లంరెడ్డి బ్రదర్స్ దగ్గరుండి కల్యాణాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి మహాశివుని ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించామని ప్రతి ఏటా కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, గణేష్ యూత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండుగగా కైలాసనాథుడికి కల్యాణం

ముత్తుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలోని శ్రీ కామేక్షి దేవి సమేత శ్రీ కైలాసనాథుని కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ వంశపార్యం అర్చకులు కొత్తపల్లి రమేష్ శర్మ స్వామి భక్తులకు తీర్ధప్రసాదాలతో పాటు ఆశీర్చనాలు చేశారు. కొత్తపల్లి బ్రదర్స్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఈఓ కూడా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసారు.

శ్రీకామాక్షి సమేత సంగమేశ్వరునికి పట్టువస్త్రాలు సమర్పించిన సోమిరెడ్డి

మనుబోలు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని బద్దివోలు క్రాస్టు రోడ్డు వద్ద పరుశరాముడి చేత ప్రతిష్టంచ బడ్డ శ్రీకామక్షి సమేత సంగమేశ్వరస్వామికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం నందు నిర్వహించిన వేడుకలలో సోమిరెడ్డి పాల్గొనగా ఆలయ మర్యాదాలతో అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని చంద్రమోహన్‌రెడ్డి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.మహాశివరాత్రి నాడు కామాక్షి సమేత సంగమేశ్వరస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎన్నిలకు ముందు స్వామి వారిని దర్శించుకున్నానని స్వామి వారి ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతు ప్రజలకు సుభిక్షిగా ఉండాలని పరమేశ్వరుని ప్రార్దించినట్లు సోమిరెడ్డి తెలిపారు. అన్నదానం అనంతరం వచ్చిన భక్తులతో ఆయన ఆపాయ్యంగా పలకరించారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి పి .ఎసిఎస్ అధ్యక్షులు పోన్నూరు రామకృష్ణయ్య,దండు చంద్రశేఖర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య, చల్లగిరి ప్రసాద్,శివుడు, రాజాగౌడ్, మారం రెడ్డి రమణారెడ్డి, రాయిపాటి కిరణ్‌కుమార్, కలికి రమేష్‌రెడ్డి,సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివోహం....శివోహం శివాలయాల్లో మార్మోగిన శివనామస్మరణ

కలిగిరి,పిబ్రవరి26,ప్రభాతవార్త ;శివోహం..శివోహం.హరోహం ..హరోహం అంటూ శివాలయాలుబుదవారం మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు ప్రాత: కాలసమయంనుండే నిండిపోయాయి. బక్తులు ఉదయంనుండే శివాలయాల్లో స్వామి దర్శన బాగ్యంకోసంఎదురుచూడసాగారు. స్వామివారికి అబిషేకాలు, ప్రత్యేకపూజలు రోజంతాకొనసాగాయి. అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, కొన్నిచోట్ల అన్నదానాలు, మరికొన్నిచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు,మొక్కుబడుదారుల సమక్షంలో ప్రభలుఇలా రోజంతా ఆలయాల్లో శివనామ స్మరణతో మారుమోగాయి. ఈసందర్భంగా బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశివపార్వతుల దర్శనబాగ్యంపొంది జన్మతరింపజేసుకున్నారు.

శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

బిట్రగుంట ఫిబ్రవరి 26(ప్రభాతవార్త): బోగోలు మండలం నాగులవరం గ్రామంలో శివరాత్రి సందర్భంగా బుధవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గంగాపార్వతి సమేత నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యేకుఈ సందర్భంగా గ్రామస్తులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని,కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు.ఆయన వెంట స్థానిక నేతలు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : రైలు నుండి జారి పెన్నా నదిలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం నగరంలో చోటు చేసుకుంది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పెన్నా వంతెన పై కదిలి వెళుతున్న రైలు నుండి ప్రమాదవశాత్తు జారి పడి సుమారు 30 ఏళ్ల వయసు కలిగిన యువకుడు మృతి చెందాడు. మృతుడు క్రీం కలర్ ఫుల్ హ్యాండ్ టీ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై జి మాలకొండయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

హర హర మహాదేవ శంభో శంకర...

కొడవలూరు విడవలూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండవరంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామికి మహాశివరాత్రి సందర్భంగా విశేష పూజలు నిర్వహించడంతో జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి గిన్నె బిక్ష, రాత్రి వెండి నంది సేవ, గంగమ్మ తల్లికి చందన అలంకారం, పూలంగి సేవ, మైలుకొలుపు, గంగా భవాని గ్రామోత్సవము అత్యంత వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో భక్తులు స్వామి అమ్మవార్లను చూసి మహిళలు అడుగడుగునా కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నెల్లూరు ఆది గురువు కూచిపూడి కళా నిలయం వారిచే గొప్ప కళ నృత్యం ప్రదర్శించడంతో భక్తులు తిలకించిపోయారు. భక్తులు ఉభయకర్తలుగా వేమిరెడ్డి రాజేష్ రెడ్డి, నీరజ, కోటారెడ్డి లేకిన్ రెడ్డి, వైష్ణవి, ఆరుద్ర బ్రదర్స్, యాదవ సంఘంలు వ్యవహరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొడవలూరు సీఐ సురేంద్రబాబు జిల్లా రూరల్ డీఎస్పీ మక్కినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యులు భక్తులకు మౌలిక సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు, విడవలూరు ఎస్సైలు కోటిరెడ్డి, పి నరేష్, ఆలయ చైర్మన్ ఆలం మాలకొండయ్య, కార్య నిర్వహణ అధికారి బండి శాంతయ్య, ఆది గురువు కూచిపూడి కళానిలయం ఆర్గనైజర్ సురేష్, పాలక మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి

పొదలకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : పొదలకూరు మండలం సంగం బ్యారేజ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది పడి ఉన్నాడు. మృతదేహం నీటిలో తేలియాడుతుండటంతో స్థానికులు గుర్తించి పొదలకూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంగం బ్యారేజ్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎండీ హనీఫ్ తెలిపారు.

మల్లయ్య స్వామి గుడిలో శివరాత్రి వేడుకలు

దగదర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలో మల్లయ్య స్వామి గుడి నందు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. మల్లయ్య స్వామి గుడికి 500 నాటి చరిత్ర ఉంది. ఒకప్పుడు పూర్వీకులు చేసేవారు మధ్యలో కొన్నాళ్లు పూజలు ఆగిపోయి ఉంది. మరలా కొంత మంది యువకులు పూజారి ప్రసాద్ తుమ్మల బ్రదర్స్ బైసాని బ్రదర్స్ పట్టుబట్టి పూజలు నిర్వహిస్తున్నారు. కొంత మంది దాతలు విరాళాలతో శివరాత్రి ఘనంగా నిర్వహించారు. కళ్యాణం పూజలు అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు సేవించారు. తదనంతరం స్వామివారిని పూలంకరణ చేసి మేళతాళాలతో బాణసంచాలతో ఊరేగింపు చేశారు.

పులిహోర పంపిణీ

కందుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1997-02) పూర్వ విద్యార్థులు శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. బుధవారం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులకు పులిహోర అందజేశారు. వరుసగాఏడో సంవత్సరం పూర్వ విద్యార్థులు భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ప్రారంభించారు. విరామం లేకుండా ప్రతి సంవత్సరం తిరునాళ్లకు వచ్చే భక్తులకు పులిహోర ఏర్పాటు చేయడం అభినందనీయమని పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చప్పిడి కొండలరావు, బింకం నరేంద్ర, సంగా సురేష్టఓ పూరి రమేష్, కన్నెపల్లి సురేష్, మట్లే ఏడుకొండలు, యర్రజొన్న బాలకృష్ణ, చాగం భాస్కర్, తదితరులు ఉన్నారు.

నాగదేవత పుట్టను దర్శించుకున్న బుర్రా

కందుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మహాశి వరాత్రి సందర్భంగా మండలంలోని తాతహోటల్ సమీపంలో గొల్లపాలెం గ్రామంలో వెలసిన స్వయం భు నాగదేవతను కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ దర్శించు కున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన మొగిలిచర్ల దత్తత్రేయ స్వామి వద్దకు వెళ్తూ మార్గమధ్యంలో నాగదేవతను దర్శించుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గం వైఎస్సార్‌టీయుసీ అధ్యక్షులు మట్టే వేణుగోపాల్, నాయకులు గణేశం గంగిరెడ్డి నాగభూషణం, మట్టే మాల్యాద్రి, వెంకట నరింహం, వల్లూరి మాల్యాద్రి, బోడి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

చెరో వంగల్లులో శివయ్యను దర్శించుకున్న చైర్‌పర్సన్ సుప్రజా మురళీ

సంగం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సంగం మండలం చెర్లో వంగల్లులో ఆమె పరమేశ్వరుడ్ని దర్శించుకున్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని పరమేశ్వరుడ్ని పూజించినట్లు ఆమె తెలిపారు.

తనపై దాడి చేశారంటు గర్భవతి ఫిర్యాదు

బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో తమ్మిరెడ్డి మల్లికార్జున కుటుంబసభ్యుల మధ్య వివాదం నడుస్తుంది. ఈ వివాదాంలో తమ్మిరెడ్డి మల్లికార్జున మరదలు శరణ్య తనను తన బావ తమ్మిడ్డి మల్లికార్జున ఆయన అమ్మ సుబ్బమ్మ దాడి చేశారంటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

కన్నుల పండుగగా రాజరాజేశ్వరీ సమేత నీలకంఠశ్వరుడి కళ్యాణం

కలువాయి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రాజరాజేశ్వర సమేత నీల కంఠశ్వరస్వామి,గంగాదేవిల కళ్యాణ మహోత్సవం పండితులు కన్నుల పండుగగా నిర్వహించారు.కలువాయిలోని శివాలయం నందు బుధవారం మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలలో భాగంగా వేకోజామున స్వామి వారికి రుద్రాభిషేకంతోపాటు సహస్రనామ అష్టోత్తర పూజా కార్యక్రమలను నిర్వహించగా అనంతరం కళ్యాణ మహోత్సవ విశిష్టతను వివరిస్తు కన్నుల పండుగగా కళ్యాణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా బియ్యపు శ్రీనివాసులు, సౌబ్యా లక్ష్మీ, సద్దా జనార్దన్‌రెడ్డి,మైదీలి, కొంద్రాజు మల్లికార్జున, మారుతి లక్ష్మీ, రాపూరు రాకేష్‌రెడ్డి, వినీలక్ష్మీ దంపతులు వ్యవహరించారు.కళ్యాణ మహోత్సవ ప్రారంభ సమయంలో లలితా పారాయణ బృందం సభ్యులు స్వామి అమ్మవార్లకు అనేక రకాల పూజా సామాగ్రితో సారెను సమర్పించగా వాసవీక్లబ్ మండల ప్రెసిడెంట్ సోమిశెట్టి మహేష్ ఆధ్వర్యంలో భక్తులకు దేవస్థానం నందు మజ్జిగ,మంచినీటి వసతులు ఏర్పాటు చేశారు.అనంతరం శివ భక్త మండలి సభ్యులు పర్యవేక్షణలో మధ్యహ్నం వేలదిమంది భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.సాయింత్రం స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సోమశిల ప్రాజక్టు చైర్మన్ ఏలూరు కేశవ చౌదరి,జడ్‌పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, టిడిపినాయకులు పెంచల కోనం ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు చల్లా రఘురామిరెడ్డిలకు అర్చకులు నరసింహరావు,స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు.

ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు శివరాత్రి వేడుకలు

కలువాయి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శివనామస్మరణ చేస్తు భక్తి శ్రద్ధలతో కలువాయి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం మహాశివరాత్రిపండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను వేడుగా నిర్వహించారు. సిహెచ్‌సి నందు గతంలో ఏర్పాటు చేసిన గణపతి పరమేశ్వరుని దేవత మూర్తుల విగ్రహాలకు నూతనంగా మెరుగులు దిద్ది సుందర వదనంగా తీర్చి దిద్దడంతోపాటు రోగులకు ఆరోగ్య కరంగా విశ్రాంతి తీసుకునేందుకు అణుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సిబ్బంది గ్రామస్తులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.మంచి వాతావరణంతో కూడిన ప్రదేశాన్ని ఏర్పాటు చేసిన విధానికి గ్రామస్తులు ఆకర్షణయులైయ్యారు. ఈకార్యక్రమాన్ని పిహెచ్‌సి అధికారుల ఆద్వర్యంలో నిర్వహించగా ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు సహకారం అందించడం జరిగిందని ఆరోగ్య విస్తరణాధికారి భీమ వరపు బాలకోండయ్య తెలిపారు. ఈసేవా కార్యక్రమంలో తనవంతు సహకారం అందించిన భీమవరపు బాల కొండయ్య,రమణమ్మ దంపతులను వైద్యులు,సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

చంద్రప్రభ వాహనంపైన దర్శనమిచ్చినశ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు

బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి,భూదేవి సమాతే శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు శ్రీకృష్ణుడు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

హరినామ స్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

ఆత్మకూరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆత్మకూరు పట్టణంలోని పలు శివాలయాల్లో హరినామ స్మరణతో మారుమ్రోగాయి. పట్టణంలోని శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేర స్వామి ఆలయం, తిరునాలతిప్పలోని శివాలయం వద్ద భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ ఆలయాల్లో మధ్యాహ్నం, రాత్రికి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయాన్నే పలువురు ఉభయకర్తలు అభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఆలయ పూజారులు నిర్వహించారు. ఆలయాలను శివలింగాలకు పుష్పాలంకరణ గావించారు. ఆత్మకూరు పట్టణంలోని ఈరెండు ఆలయాలకు భక్తుల తాకిడి భారీగా ఉంది.

మర్రిపాడులో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

మర్రిపాడు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:మర్రిపాడు మండలంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ప్రజలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని చాబోలుపాయ వద్ద నీలకంఠేశ్వరస్వామి, నందవరం శివాలయం, పొంగూరు లోని శివాలయం, పొంగూరుకండ్రికలోని శివాలయం వద్ద భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు సోమశిల, మల్లెంకొండేశ్వరస్వామి లను దర్శించుకునేందుకు తరలి వెళ్ళారు.

జడ్పీహెచ్‌ఎస్ భీమవరంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఉలవపాడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : జడ్పీహెచ్‌ఎస్ భీమవరంలో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలతో పాటు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం బండి సుబ్బారావు పదోతరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో పదో తరగతి కీలకమైన మెట్టు అని దానిని మంచి మార్కులతో అధిగమించడం ద్వారా జీవితంలో ముందుకు వెళ్లడానికి కావాల్సిన ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అలాగే మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను, కలలను నెరవేర్చాలని అందుకు గాను నిరంతరం కష్టపడి చదివి మంచి కెరీర్‌తో మీ జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని కోరారు. మేడికొండ భాస్కర్ మాట్లాడుతూ విద్య అనే ఆయుధం ద్వారానే మన జీవితాల్లోని బాధలను నిరాశ నిస్పృహాలను అధిగమించి జీవితాన్ని వెలుగుతో నింపుకోవడం సాధ్యమవుతుందని అలాగే మన అభివృద్ధితో పాటు సమాజం యొక్క అభివృద్ధి కూడా మనతో ముడిపడి ఉంటుందని అంతిమంగా ఈ దేశ అభివృద్ధిలో మీరు మీ వంతు పాత్ర నిర్వహించాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుతమతమ సబ్జెక్టులలో విజయం సాధించడానికి కావాల్సిన మెలుకువలను విద్యార్థులకు సూచించారు. అనంతరం భీమవరం గ్రామ పెద్దలు చలపతి పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్, హనుక్, అభిషేక్, మస్తాన్ వలి, హేమలత మేడం, చిట్టిబాబు, సుబ్బారావు, సిబ్బంది హనుమంతరావు, బుజ్జియ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.

అడివిలో శివాలయం అభివృద్ధికి కృషి శివలింగానికి అభిషేకం చేసిన సోమిరెడ్డి

వెంకటాచలం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలోని అడవిలో శివాలయంను సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం

తులసిమొక్కలను పంపిణిచేసిన సనాతన ఫౌండేషన్

కావలిరూరల్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి పాతపూరులోని శివాలయంవద్ద బుధవారం భక్తులకు ఉచితంగా తులసిమొక్కలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సనాతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుకూరి నారాయణరావు మాట్లాడారు. భక్తులు ఎంతో పవిత్రంగా జరుపుకునే శివరాత్రి పర్వదినాన హిందువులకు పవిత్రమైన తులసిమాతను పంపిణి చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. అనంతరం ఫౌండేషన్ ద్వారా ప్రతి పర్వదినాన ఉచితంగా భక్తిపుస్తకాలు, మొక్కలు పంపిణి చేయడం ఆనందంగా ఉందని తెలియచేశారు. ప్రజలకు మహాశివుని కరుణాకటాక్షాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు పార్థసారధి, శివకుమార్, రజనికుమార్, సభ్యులు పాల్గొన్నారు.

శివశంభో... హరశంభో... భక్తుల శివనామస్మరణ హోరులో శివాలయాలు

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు శివశంభో... హరశంభో... హరహరమహాదేవశంభో అంటూ శివనామస్మరణ హోరులో శివాలయాలు అలరారాయి. బుధవారం తెల్లవారుజామునుంచి రాత్రి వరకు శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. కావలిలో వేంచేసిఉన్న శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. శివపార్వతులను దర్శించుకున్నారు. ఆలయం వెలుపల రోడ్డుమీద భక్తులు భారీగా నిలబడి క్యూలో స్వామివార్లను దర్శించుకున్నారు. పోలీసు బందోబస్తు, బారికేడ్లమధ్య భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్ గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వివిధ సంఘాల పేరుతో భక్తులు మజ్జిగ, ప్రసాదాలు భక్తులకు అందచేశారు. కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎండి.ఫిరోజ్, ఎస్ఐ సుమన్‌ల ఆధ్వర్యంలో పోలీసుబందోబస్తు నిర్వహించారు.

ముసునూరు శివాలయంలో... కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు శివాలయంలో భక్తులు పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. ఈ శివాలయంలో కొత్తగా సప్తహారతులు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళాబంధు మన్నెమాల గోవిందరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు శివపార్వతులను దర్శించుకున్నారు. ప్రముఖ బిల్డర్ కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, తదితర ప్రముఖులు స్వామివార్లను దర్శించుకున్నారు.

ముసునూరు ఆంజనేయస్వామి ప్రాంగణంలో.. కావలి ముసునూరులోని అభయాంజనేయస్వామి ప్రాంగణంలో వేంచేసిఉన్న శివలింగాన్ని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. ఈ ఆలయ అనువంశక అర్చకులు వేదగిరి సత్యనారాయణ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

వెంగళరావు నగర్ పంచరుషీశ్వర ఆలయంలో... కావలి పట్టణ వెంగళరావునగర్‌లో పంచరుషీశ్వర ఆలయం ప్రాంగణంలో వేంచేసిఉన్న శివపార్వతులను భక్తులు దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉమామహేశ్వర ఆలయంలో... కావలి పట్టణ శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయప్రాంగణంలో స్వయంభూగా వెలసిఉన్న శ్రీ ఉమాదేవిసహిత ఉమామహేశ్వరస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

ఆలయాల్లో పూజలు నిర్వహించిన "వేలూరు"



అనంతసాగరం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల సోమేశ్వరస్వామి ఆలయంలో, చిలకలమర్రి ఆలయాల్లో మహాశివ రాత్రి సందర్భంగా బుధవారం సోమశిల ప్రాజెక్ట్ కమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సోమేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఉప్పల విజయ్‌కుమార్, టిడిపి, జనసేన నాయకులు కేశవచౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

మర్రిపాడు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త: మర్రిపాడు మండలం నందవరంలో బుధవారం శ్రీవిశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ ఉభయకర్తలు భీమవరం సొసైటీ మాజీ చైర్మెన్, రైల్వే కాంట్రాక్టర్ ఎర్రమల చిన్నారెడ్డి-సుశీలమ్మ దంపతులు, పద్మారెడ్డి-శ్రీలక్ష్మి, కృష్ణారెడ్డి-శిల్ప దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామివారి కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 8మంది జడ్జిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి దేవస్థానం విశిష్టతను తెలిపారు. వారికి తీర్థప్రసాదాలను అందించారు. ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో మాలకొండ భక్తబృందం

వలేటివారిపాలెం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : శ్రీశైలం మల్లికార్జునస్వామి సేవలో మాలకొండ సేవాబృంద సభ్యులు పాల్గొన్నారు.కందుకూరు పరిసర గ్రామాలకు చెందిన పలువురు భక్తులు మాలకొండ ఆలయంతోపాటు పలు దేవాల యాల్లో పరకామణి సేవతోపాటు రకరకాల సేవాకార్యక్రమాల్లో పాల్గొంటు ంటా రు. ఇందులో బాగంగానే కందుకూరుకి చెందిన పలు వురు శ్రీవారి సేవకులు ఈ నెల 16 నుంచి 20వ తేదీవరకు శ్రీశైలంలో స్వామివారికి సేవలం దిం చను న్నారు. ఈ మేరకు భక్తబృందం ప్రతినిధి తొట్టెంపూడి రమణయ్య బుధవారం కార్యక్రమ వివరాలు తెలియచేశారు.

అల్లూరులో మహాశివరాత్రి కి పోటెత్తిన భక్తులు

అల్లూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: అల్లూరుపేటలో వెలిసియున్న శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భ ంగా మహాశివుడు దర్శనం కోసం భక్తులు పోటెత్తారు రాత్రివేళ స్వామి వారికి లింగోద్భవకాల అభిషేక కార్య క్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ముప్పిరాల అనిల్ స్వామి శిష్య బృందం భక్తిశ్రద్ధలతో శాస్త్రోహంగా నిర్వహించగా ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వర స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా ఉభయకర్తలు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు సాయంత్రం వేళ విద్యుత్ దీపాలంకరణతో మెరిసిపోతున్న ఆలయానికి స్వామివారిని దర్శించుకునేందుకు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తడంతో శివనామస్మరణంతో శివాలయం మార్మోగింది నందిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు

జలదంకిలో వైభవంగ మహాశివరాత్రి ఉత్సవాలు

జలదంకి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : జలదంకి మండలంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగ జరుగుతున్నాయి.భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.భక్తులు ఉపవాసదీక్షలోవుండి లింగోద్భవకార్య క్రమాన్ని తిలకించి అనంతరం శివ య్యకు ప్రత్యేక పూజలు చేశారు.జలదంకి శ్రీగంగా పార్వతి సమేత జానకి రామలిం గేశ్వర స్వామి ఆలయం,బ్రాహ్మణక్రాక శివాల యం, గట్టుపల్లి ఆలయాలలో ఈఉత్స వాలకు శ్రీకారంచుట్టారు.ఉదయంనుంచే భక్తులు పోటెత్తారు.హరహరమహాదేవశంభో అంటు ఆలయాల ప్రాంగణాన్ని హోరెత్తించారు.మొక్కుబడులు, హోమాలు, బలిహరణ, గిన్నెబిక్ష, గ్రామోత్సవాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అభిషేకాలు,ప్రత్యేక పూజలనంతరం తీర్థప్రసాదాల వినియోగం జరిగింది.ఈసందర్భంగ ఆయా ఆలయాలు విద్యుత్‌కాంతులతో మిరిమెట్లుగొలిపాయి.రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.స్వామివారి గ్రామోత్సవాల సందర్భంగ ప్రతి గడపముంగిట్లలో నీరు వారబోసి భక్తులు కాయాకర్పూరం సమర్పించి మొక్కుకున్నారు.మండలకేంద్రమైనజలదంకిలో వీధులవెంట చలువపందెళ్ళు ఏర్పాటుచేసి సాంప్రదాయాన్ని కొనసాగించారు.ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన స్వామి అమ్మవార్ల బారి విద్యుత్ కాంతులతో కూడిన కటౌట్‌ప్రత్యేక ఆకర్షణగ నిలిచింది.రాత్రివేళ ఆకాంతులను తిలకించి చూడాల్సిందేనని పలువురు భక్తులు చెప్పుకుంటుండడం విశేషం.కార్యక్రమ అధ్యక్షుడు సోమశిల ప్రాజెక్ట్‌వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటివారు ఎక్కడ ఎలాంటి లోపాలులేకుండ గట్టిచర్యలు తీసుకొని అందరి మన్ననలను పొందారు.

శివోహం.... శివోహం శివాలయాల్లో మార్మోగిన శివనామస్మరణ

కలిగిరి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : శివోహం..శివోహం. హరోహం ..హరోహం అంటూ శివాలయాలుబుదవారం మార్మోగాయి. మహాశివ రాత్రిసందర్భంగా శివాలయాలు ప్రాత:కాల సమయంనుండే నిండిపోయాయి. బక్తులు ఉదయంనుండే శివాలయాల్లో స్వామి దర్శన బాగ్యంకోసం ఎదురు చూడసాగారు. స్వామివారికి అబిషేకాలు, ప్రత్యేక పూజలు రోజంతాకొనసాగాయి. అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, కొన్నిచోట్ల అన్నదానాలు, మరికొన్నిచోట్ల సాంస్కృతిక కార్యక్ర మాలు, మొక్కుబడుదారుల సమక్షంలో ప్రభలుఇలా రోజంతా ఆలయాల్లో శివనామ స్మరణతోమారుమోగాయి. ఈ సందర్భంగా బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశివపార్వతుల దర్శనబాగ్యంపొంది జన్మతరింపజేసుకున్నారు.

ఎపి. మోడల్‌స్కూల్లో 6వతరగతికి విధ్యార్ధులకు దరకాస్తులు స్వీకరణ

కలిగిరి, పిబ్రవరి26, ప్రభాతవార్త; కలిగిరి ఎపి మోడల్‌స్కూల్లో 6వ తరగతిలో చేరు అర్హులైన విద్యార్ధులనుండి దరకాస్తులు శ్వీకరించబడుతుందని కలిగిరి ఎపి మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ ఎ. శ్రీను ఓ ప్రకటనలో తెలిపారు.6వ తరగతిలో చేరగోరు విద్యార్ధులు ఈనెల24నుండిమార్చి31లోగా ఆన్లఐన్ దరకాస్తులు చేసుకోవాలన్నారు.ప్రవేశ పరీక్ష రుసుము యస్సీ, యస్టీ విద్యార్ధులకు రు. 75లు .ఒసి,బిసి విధ్యార్ధులకురు. 150లు వంతున చెల్లించాలన్నారు.6వ తరగతికి ప్రవేశ పరీక్ష ఏప్రిల్20న కలిగిరి మోడల్‌స్కూల్లో జరుగుతుందన్నారు. మిగిలిన వివరాలకొరకు పాఠశాల ప్రిన్స్‌పాల్‌ను సంప్రదించాలన్నారు.

శివనామస్మరణ:తో మార్మోగిన శివాలయాలు ఘనంగా మహాశివరాత్రి ఉత్సవం

వలేటివారిపాలెం పిబ్రవరి 26,ప్రభాతవార్త : మహాశివరాత్రి మహోత్సవాన్ని మండల ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. వలేటివారిపాలెం,శాఖవరం, పోకూరు, రోళ్లపాడు ,కలవళ్ల తదితర గ్రామాల్లోని శివాలయా ల్లోనూ, అయ్యవా రిపల్లెలోని పాలేటి కొండ య్యస్వామి, వలేటివారి పాలెంలలోని శ్రీ ఆంజనే యలు స్వామి ఆలయం లోనూ భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి పూజాకా ర్యక్రమాలు నిర్వహిం చారు.దీంతో ఆలయా లన్నీ భక్తులతో పోటెత్తాయి. శివనామ స్మరణతో మార్మో గాయి. వలేటివారిపాలెంలోని శ్రీరామ లిం గేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతోపాటు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మి నరసింహం,సీనియర్ అడ్వకేట్స్ వలేటి శ్రీధర్‌నాయుడు,ఉప్పుటూరి రాజేంద్రప్రసాద్, ప్రగడ శ్రీనివాసులుతోపాటు సర్పంచ్ సాధు శ్రీలత,మాజీ సర్పంచ్ వలేటి విజయలక్ష్మిశ్రీధర్‌నాయుడు,వలేటి కవితమధు, తెదేపా సీనియర్ నేతలు వలేటి మధు,కొంకా రమేష్,కాకుమాని మాల్యాద్రి,కాకుమాని హర్ష,వలేటి నరసింహం,సొసైటీ నరసింహం,గుత్తా కొండయ్య,గుత్తా మహేశ్వరరావు,మన్నం మాధవ రావు,యలమందల మహేష్ తదితరులుతోపాటు పరిసర గ్రామాల నుంచి వందల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తుల ఇక్కట్లు:వలేటివారిపాలెం శివాలయం దేవాదాయశాఖ పరిధిలో 6సి కేడర్‌లో ఉంది.ఆదాయ వనరులూ దండిగా ఉన్నాయి.అయినా శివరాత్రి ఉత్సవకార్యక్రమం సందర్భంగా భక్తులకు తగిన వసతులు కల్పించడంలో అధికారులు విఫలమైనారు. పూజలు నిర్వహణలో ఆలయ పూజారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.వీఐపీలకే ప్రాధాన్యత ఇచ్చారు.సాధారణ భక్తుల పట్ల నిర్లక్ష్యం వహించారు.స్వామివారి దర్శనానికి బుధవారం సుమారు 2వేల మంది దాకా భక్తులు హాజరైనట్లు సమాచారం.క్యూలైన్‌ను అదుపు చేయడంలో దేవాలయ ఉద్యోగి పావని ఇబ్బందిపడ్డారు.సిబ్బంది కొరతతో అన్నీ పనులూ భక్తుల మీద వదిలేశారు.దీంతో పలువురు బాధ్యతాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపించింది.భక్తులు వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగు చేశారు.దీంతో భక్తులు రాకపోకలుకుఇబ్బంది పడ్డారు. ఆలయ ప్రాంగణంలో గల ఒకే ఒక్క తాగునీటి బోరు భక్తులుకు ఏ మాత్రం చాలలేదు.స్నానాలు వసతిలేదు.మరుగుదొడ్లు సౌకర్యం లేక మహిళలు ఇబ్బంది పడ్డారు.ఆలయప్రాంగణంలో కొబ్బరికాయలు లేమి భక్తులకు ఇబ్బందికి కలిగింది.ఉచిత అన్నదానం: వలేటివారిపాలెం భక్తబృందం ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత అన్నదానకార్యక్రమం భక్తులుకు ఊరట కల్పించింది.సుమారు 2వేలకి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అంచనా.ఆలయప్రాంగణంలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో నిర్వహకులే ఏర్పాటుచేశారు.పలు విషయాలపై ఈవో కార్తీక్ మాట్లాడుతూ అని న్న ఏర్పాట్లు భక్తులే చేసు న్నట్లు తెలిపారు.

వైభవంగా గ్రామోత్సవం

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని కొత్త దళితవాడలో వెలసి ఉన్న శ్రీ భవాని శంకర్ స్వామి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవస్థాన అర్చకులు ముంగమూరు వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని భారీస్థాయిలో నిర్వహించారు. ఉభయకర్తలుగా కె. కిషోర్ కుమార్, ప్రవల్లిక దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భ ంగా స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఇనమడుగు గ్రామ పురవీధుల్లో ఈ గ్రామోత్సవం భారీస్థాయిలో సాగింది.

వైభవంగా తారకేశ్వరునికి అభిషేక పూజలు

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యనంద ఆశ్రమంలో ఉన్న తారకేశ్వర స్వామి మందిరంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీహరి తీర్థ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాసపూరక రుద్రాభిషేక పూజలను , పంచామృతాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరుకు చెందిన సుబ్రహ్మణ్యం , ధనలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

వింజమూరు, ఫిబ్రవరి 26, ప్రభతవార్త వింజమూరులోని విరాట్ నగర్‌లో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందాంబ దంపతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ఆలయంలో సంక్రాంతి రమణయ్య వెంకటమ్మ దంపతులు, సంక్రాంతి శ్రీనివాసులు అలివేణి దంపతులు, కుటుంబ సభ్యుల ఉభయ కర్తలుగా స్వామివారి కళ్యాణం ఉత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. ఆలయ అర్చకులు శాస్త్ర విధిగా స్వామివారి కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని కనులారా దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ అర్చకులు ప్రధాన పూజరులు పాల్గొన్నారు.

శ్రీగురప్ప స్వామివారికి మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

వింజమూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త వింజమూరు నందలి నడిమూరులో వేంచేసియున్నశ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవార్లకు బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడేసిన గురువారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అర్చకులు పసుపులేటి శివశంకర్ స్వామి ఉదయాన్నే వేకువజామున ప్రత్యేక అభిషేకములు జరిపించారు. అలాగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని అమ్మవార్లను సర్వాంగసుందరంగా ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారిని కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

– రోల్ మోడల్‌గా చౌదరి బ్రదర్స్ ఔట్‌లెట్

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పెట్రోల్ బంక్‌కు వచ్చే ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించినప్పుడే సార్థకత ఉంటుందని హెచ్‌పీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ బెన్నిసీ థామస్ అన్నారు. కోవూరులోని చౌదరి బ్రదర్స్‌కు సంబంధించిన పెట్రోల్ బంక్ ప్రాంగణంలో బుధవారం నూతనంగా ఏరానపటు చేసిన కార్, మోటార్ సైకిల్, నీడ్ షాప్, జాకీ షాఫీ, మినీ కాన్ఫరెన్స్ హాల్, డ్రైవర్లకు సంబంధించిన రెస్ట్ రూమ్, స్నానపు గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్‌కు సంబంధించి ఇన్ని ఏర్పాట్లు చేపట్టిన చౌదరి బ్రదర్స్ అధినేతలు సురేష్‌కుమార్, రవికుమార్ చౌదరిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ ఔట్‌లెట్ ఒక రోల్ మోడల్‌గా నిలిచిపోయిందని ఈ సందర్భంగా ఆయన కితాబిచ్చారు. మిగతా పెట్రోల్ బంక్ యాజమానులు దీనిని స్ఫూర్తిగా తీసుకుని పెట్రోల్ బంక్‌కు వచ్చే ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేలా దృష్టి పెట్టాలని సూచించారు. వినియోగదారుల సంతృప్తే ప్రధానమని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పెట్రోల్ బంక్ యాజమానులకు తెలియజేశారు. ఈ ప్రాంగణంలో వినియోగదారులకు కావాల్సిన టాయిలెట్స్‌తో పాటు పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం కూడా ఏర్పాటు చేయడం పట్ల చౌదరి బ్రదర్స్‌ను అభినందించారు. జాతీయ రహదారి ప్రాంతంలో ఇన్ని సౌకర్యాలు ఉన్న ఔట్ లెట్ తమది కావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ డీఎస్పీ శివప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌లను చౌదరి బ్రదర్స్ అధినేతలు శాలువా, పూలబొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ పెట్రోల్ బంక్ జీఎం భాస్కర్‌రెడ్డి, జిల్లాలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ యాజమానులు ఉన్నారు.

కండలేరులో 52.063 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు), ఫిబ్రవరి26ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 52.063 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 815 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 210 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 210 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1235 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

వేడుకగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గ్రామోత్సవం

రాపూరు,ఫిబ్రవరి26ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని రాపూరు బజారువీధిలో వున్న శ్రీ మద్విరాట్ పోతులూరి విరబ్రహ్మేంద్ర స్వామి వారి గ్రామోత్సవం బుదవారం వేడుకగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వపించి,పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని పలుర కాలైన రంగు కాగితాలు, పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించిన ఎడ్లబండిపై వుంచి గ్రామంలో గ్రామత్సోవం నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు ఈ స్వామి వారి గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

రామనాధేశ్వర స్వామి ఆలయంలో వైభంగా శివరాత్రి వేడుకలు

రాపూరు,ఫిబ్రవరి26ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బుదవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని అత్యంత వైభవంగా శివరాత్రి వేడుకలను నిర్వహించారు.ఇందులో బాగంగా ఉదయం 5 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవ, 6 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ,ఉదయం 9 గంటలకు పంచామృతాభిషేకములు, మద్యాహ్నం12 గంటలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి,అమ్మవార్లకు పూలాంగి సేవ,రాత్రి జాగరణ, భజన కార్యక్రమాలు,రాత్రి 12 గంటలకు లింగోద్భావ అభిషేకాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కారంచేటి రామనాధేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా,అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.

శివనామస్మరణలతో వెలిగోండల్లోని శైవక్షేత్రాలు

రాపూరు,ఫిబ్రవరి26ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాపూరు మండలంలోని వెలుగోండలు భక్తులు పెద్ద ఎత్తున చేసిన శివనా మస్మరణలతో మారుమోగాయి.ప్రధానంగా రాపూ రు.చిట్వేలి ఘాట్ రోడ్డులో దట్టమైన కోండలలో వున్న శ్రీ సిద్దిలేశ్వర కోన ఆలయానికి ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు చేరుకోని అక్కడ వున్న నీటిగుండంలో స్నానాలు ఆచరించి స్వయంభువుగా వున్న శ్రీ సిద్దిలేశ్వర స్వామిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. దీంతో పాటు ఏపూరు గ్రామ సమీపంలోని మామిడికోనలో సహజసిద్దంగా వున్న శివలింగానికి భక్తులు, పాలు, పెరుగు, నెయ్యి ,తేనే,పంచదార వంటి వాటితో పంచామృతాభిషేకాలు నిర్వహించి పూజలు నిర్వహించారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

రాపూరు,ఫిబ్రవరి26ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుదవారం రాత్రి రాపూరులోని పూరాతనమైన శ్రీ రామనాధేశ్వర స్వామి వారి ఆలయంలో శివపార్వతులకళ్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా స్వామి అమ్మవార్ల వివాహ విశిష్టతను ఆలయ అర్చక స్వామి భక్తులకు తెలియచెప్పారు. అనంతరం స్వ

కూనం వెంకటరామిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కావలిరూరల్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : కావలిరూరల్ మండలం గౌరవరం వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ నాయకులు కూనం వెంకటరామిరెడ్డి ఇటీవల ముక్కు సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని కావలి పుల్లారెడ్డినగర్లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి పరామర్శించి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆయన వెంట మాజీ ఎఎంసి ఛైర్మన్ సన్నెబోయిన ప్రసాద్యాదవ్, వైసిపి నాయకులు చెన్ను ప్రసాద్రెడ్డి, వేమిరెడ్డి విజయ్కుమార్రెడ్డి, అన్నపూర్ణ శ్రీను, కృష్ణారెడ్డి, పార్థ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యం భక్తులకు ప్రసాదాలు పంపిణి

బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినం పుర స్కరించుకొని బుచ్చి రెడ్డిపా ళెంలోని శివాలయం వద్ద భక్తుల కు పెద్ద ఎత్తున ప్రసాదాలు అంద´జేశారు .ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షులు మాలేపాటి రవి కుమార్ మాట్లాడుతు ఉదయం నుండి భక్తులకు పెద్దఎత్తున ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ నాయకులు తిరవీధి రాధా కృష్ణయ్య,సోల్లేటి ప్రభాకర్, గాదెంశెట్టి శ్రీనివాసులు,బచ్చు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కావలి పట్టణ పాతపూరులో వేంచేసిఉన్న శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వం´స్వామిని (కావలి శివాలయం) బుధవారం ఎమ్మెల్యే దగుమాట ి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, వేదపండితులు ఎమ్మెల్యే దగుమాటిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్గురుకుల్, వేదపండితులు ఎమ్మెల్యేను దుశ్శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ పాడిపంటలతో సుబిక్షంగా ఉండాలన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నాని నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపుకాస్తున్నానని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్కుమార్చౌదరి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది చక్రపాణి, టిడిపి నేతలు శివప్రసాద్, తిరివీధి ప్రసాద్, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నారెడ్డిపాళెం శివాలయంలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు

సంగం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శివరాత్రి పురస్కరించుకొని సంగం మండలం అన్నారెడ్డి పాళెం శివాలయంలో స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు,పూజలు నిర్వహించారు.మధ్యహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెనుబల్లి శివప్రసాద్రెడ్డి, పెనుబల్లి ప్రసన్నమ్మ, పెనుబల్లి శివప్రియ వ్యవహరించారు.రాత్రికి గ్రామో త్సవం నిర్వహించారు.భక్తులుఏ పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరి ంచారు.

వడ్డిపాలెంలో పూరిల్లు దగ్ధం... లబోదిబోమన్న కుటుంబసభ్యులు

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : కావలిపట్టణం వడ్డిపాలెం కనకదుర్గమ్మ ఆలయంవద్ద నివసిస్తున్న గుంజి వెంకటేశ్వర్లు, గుంజి కోటేశ్వరి దంపతుల పూరిల్లు దగ్ధమైంది. షార్ట్సర్క్యూట్తో గ్యాస్సిలిండర్పేలి అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో పూరిల్లు దగ్ధమైంది. బాధితులు శివాలయానికి వెళ్లివచ్చేలోగా ఈ దారుణం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో లక్షాయాభైవేల నగదు, పదిహేను సవర్ల బంగారం దగ్ధమవడంతో కుటుంబసభ్యులు లోబదిబోమంటున్నారు. ఫైర్సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డిని సత్కరించిన బంగారువ్యాపారి రమేష్

కావలి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త : వైసిపి కావలి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నల్లూరు రమేష్ను వైసిపి కావలి నియోజకర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి నియమించారు. దీంతో కావలి విష్ణాలయం వీధిలో బంగారం వ్యాపారం చేస్తున్న వైసిపినేత నల్లూరు రమేష్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, పూలబొకె అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో వాణిజ్యవిభాగం కావలి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశయాలబాటలో పయనిస్తానని రమేష్ తెలిపారు. బంగారు వ్యాపారసంఘం రాష్ట్రనేతగా కూడా నల్లూరు రమేష్ పేరుగడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్రెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శివయ్యా!ఉదయగిరి ప్రజలను చల్లగా చూడయ్యా!

;శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకర్ల సురేష్.

కలిగిరి,ఫిబ్రవరి26, ప్రభాతవార్త; శివయ్యా!తమ కుటుంభంతోపాటు ఉదయగిరి నియోజ కవర్గంలోని ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆపార్వతీ పరమేశ్వరులను కోరుకు న్నట్లు ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ తెలి పారు.మహాశివరాత్రి సందర్భంగా కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజరవర్గంలోని కలిగిరి మండలం కలిగిరిలోని శ్రీ పర్వతవర్ధినీ సమేత శ్రీరామలింగేశ్వర దేవస్తానములో యంఎల్ఏ స్వామి అమ్మవార్ల కు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆగమశాస్త్రపండితులు వేద మంత్రాలనడుమ కాకర్లసురేష్ను ఆశిర్వచనాలు అంద´జేశారు. అనంతరం ఆలయధర్మకర్త యంఎల్ఏని దుశాలువతో సత్కరించి స్వామివారి తీర్ద ప్రసాదాలు అందజేశారు. అనంతరం కలిగిరి మండలం శిద్దనకొండూరు కొండపై వేంచేసి ఉన్న శ్రీ శిద్దేశ్వరస్వామివారి సన్నిదిలో యంఎల్ఏ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్తలమండలి యంఎల్ఏను సాదరంగా ఆహ్వానించి స్వామివారి తీర్ద ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎక్కడో ఉన్న తనను ఈ ప్రాంత ప్రజలు అక్కున చేర్చుకొని తనకొక గౌరవాన్ని చేకూర్చి పెట్టారన్నారు. అలాంటి ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.. మహాశివరాత్రి సందర్భంగా ఆ పరమేశ్వరుని తాను కోరుకున్నదొక్కటేనని తనకుటంభంతోపాటు ఈ ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలందకీ ఆపార్వతీ మరమేశ్వరుల అనుగ్రహం ఉండాలని శివయ్యను కోరుకున్నట్లు తెలిపారు.యంఎల్ఏ వెంట కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జంక్రిష్ణారెడ్డి , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయంలో మారుమోగిన శివనామస్మరణ

- అధిక సంఖ్యలో కామాక్షితాయి రామలింగేశ్వరుని దర్శించుకొన్న భక్తులు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

పొదలకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: శివాలయంలో హరహర శంకర శంభో అంటూ శైవక్షేత్రాలు మారుమోగాయి. పొదలకూరు మండలంలోని శైవక్షేత్రాలన్నీ భక్తజన సంద్రమయ్యాయి. మహా శివరాత్రి సందర్భంగా సర్వేశ్వరుడిని దర్శించుకుని భక్తులు పరవశించిపోయారు. అభిషేకాలు చేశారు. చల్లంగా చూడమని వేడుకున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రతి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి పర్వదినాన భోలాశంకరుడుని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పొదలకూరు లోని చోళుల కాలం నాటి శ్రీ కామాక్షి తాయి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమిరెడ్డికి సంప్రదాయ స్వాగతం పలికి ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు సత్కరించారు. మహాశివరాత్రి సందర్శంగా పరమేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, శ్రీ కామాక్షి తాయి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని చోళుల కాలంనాటి పురాతన శివాలయం తో పాటు, దేగపూడి, చెన్నారెడ్డిపల్లి , విరువూరు, బిరుదవోలు, అయ్యగారిపాలెం,మొగళ్ళూరు శైవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. శివాలయం వీధి మొత్తం భక్తులతో నిండి పోయింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయం దేదీప్యమానంగా ప్రకాశించింది. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీ.ఐ శివరామకృష్ణా రెడ్డి, ఎస్సై షేక్.హనీఫ్ తమ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మండలంలోని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తలలీరు మస్తాన్ బాబు ,పట్టణ అధ్యక్షులు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు , టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కలిచేటిప్రభాకర్ రెడ్డి, మద్దిరిళ్ళ నరసింహులు, బోగోలు భాస్కర్ రెడ్డి, దేవినేని శరత్, బక్కయ్య నాయుడు, మల్లినేని వెంకటేష్, నెట్టెం పెంచలయ్య, పులిపాటి. వెంకటరత్నం నాయుడు, అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు నాయుడు, నారప్ప నాయుడు భాస్కర్ గౌడ్, రావూరి. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

స్కందపురి సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : కందుకూరు పట్టణంలోని మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గంగా పార్వతి స్కందపురి సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు, వేద పండితులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే స్వయంగా భక్తులకు అందజేశారు. ఎమ్మెల్యే ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం తీర్థ ప్రసాదాలు అందేలా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, వడ్డేళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, మురారిశెట్టి సుధీర్, మచ్చువేణు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శివాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి

వలేటివారిపాలెం పిబ్రవరి 26,ప్రభాతవార్త : మహాశివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం వలేటివారిపాలెం విచ్చేశారు. వలేటివారిపాలెంలోని శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ అధికారి కార్తీక్ ఆధ్వర్యంలో పూజారులు వేదమంత్రాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతించారు.ఆలయ పూజారి చంద్రకాంత్ ఎమ్మెల్యేచే స్వామివారికి ప్రత్యేక పూజా కారక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది స్వామివారి కరుణకటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. సర్వే భవ సుఖినోభవంతు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు, మాదాల లక్ష్మి నరసిం హం,దామా మల్లేశ్వరరావు, తేదేపా నేతలు వలేటి మధు, సీనియర్అడ్వకేట్స్ వలేటి శ్రీధర్ నాయుడు, ప్రగడ శ్రీనివాసులు,కొంకా రమేష్,వలేటి నరసింహం, కాకుమాని హర్ష,గుత్తా కొండయ్య, కాకుమాని మాల్యాద్రి,గుత్తా మహేశ్వరరావు,మన్నం మాధవరావు ,గ్రందాలయం ఖాజావళి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిట్రగుంట ఫిబ్రవరి 26(ప్రభాతవార్త): బోగోలు మండలం ముంగమూరు పల్లి వాగు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదగిరి శ్రీను (17) అనే వ్యక్తి మృతి చెందినట్లు బిట్రగుంట ఎస్సై భోజ్య నాయక్ తెలిపారు మంగమూరు నుండి పొలంలో పురుగు మందు కొట్టి గౌరవరం వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొని ఈ ప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా చికిత్స కోసం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసును ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

లేగుంటపాడుకోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్ర సీడ్స్ ప్రాంతంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గునుపాటి తులసీరామ్రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు పందెం పోటీలను లేగుంటపాడు రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ పోటీలు తిలకించేందుకు తండోపతండాలుగా క్రీడాభిమానులు వచ్చారు. దీంతో ఈ ప్రాంగణమంతా క్రీడాభిమానంతో పూర్తిగా నిండిపోయింది. పోటీలో పాల్గొన్న ఎడ్ల జాకీలు బహుమతి కైవసం చేసుకునేందుకు తమ ఎడ్లను ఉరకలెత్తించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రైతు సమన్వయ కమిటీ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది.

రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు పోటీలు

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని మిత్ర సీడ్స్ గోదాము ప్రాంతంలో బుధవారం గనుపాటి తులసీరామ్రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి జూనియర్ ఎడ్ల పరుగు పోటీలను రెడ్క్రాస్ చైర్మన్ వాకాడు విజయకుమార్రెడ్డి, జనార్థన్రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన కనుమరుగైపోతున్న ఎద్దుల జాతిలను విరివిగా చూసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి ఔత్సాహికులు రావడం అభినందనీయన్నారు. గత రెండు సంవత్సరాలుగా రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో తులసీరామ్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి 45 ఎడ్ల జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన ఎడ్ల జాకీలను శాలువాతో సత్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ సీఈవో గునుపాటి ప్రసాద్రెడ్డి, గునుపాటి దయాకర్రెడ్డి, మిత్ర సీడ్స్ అధినేత గునుపాటి మిత్రా రెడ్డి , గునుపాటి మనోజ్రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

టైలర్స్సమస్యల పరిష్కారికి కలసికట్టుగా పోరాడాలి

-కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఫెడరేషన్ను పునరుద్ధరించాలి
-28న అతిరథమహారథుల సమక్షంలో అట్టహాసంగా టైలర్స్డే వేడుకలు
-జిల్లా టైలరింగ్ వర్కర్స్వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి యానాదయ్య

నెల్లూరు,ఫిబ్రవరి26 ప్రభాతవార్త-విద్య : జిల్లాలోని టైలర్స్, వర్కర్స్ సమస్యలను పరిష్కరించేందుకు,వారి ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు అందరూ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని నెల్లూరుజిల్లా టైలరింగ్ వర్కర్ స్వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపులేటి యానాదయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక అసోసియషన్ కార్యాయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టైలరింగ్ వ్యవస్థ గత కొద్దికాలంగా రెడిమెడ్ దుస్తులతో తీవ్రమైన ఓడిదుడుకులను ఎదుర్కొంటుందన్నారు. ఈ పోటీని తట్టుకుని నిలబడి మనుగడ సాగించాలంటే కార్మికుల మద య ఏకాభిప్రాయం,కలిసి పనిచేసే తత్వం అవసరమన్నారు. ఇందుకోసం అసోసియేషన్ అహర్నిశలు పాటుపడుతుందన్నారు. ప్రతి టైలర్ షాపుకు 200 యూనిట్లఉచిత విద్యుత్ను అందించాలని, నైపుణ్యశిక్షణ, సంస్థ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాలన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఫెడరేషన్ను పునరుద్ధరించాలని, వృత్తి రితా య 45 ఏళ్ల తరువాత దృష్టి లోపం వచ్చిన కార్మికులకు ప్రత్యేక పెన్షన్ విధానాన్ని అమలు చేయ్యాలని కోరారు. ఆయా అంశాలపై చర్చించేందుకు, జిల్లలో టైలర్స్ల ఐక్యతను చాటి చెప్పేందుకు ఈనెల 28న అతిరథ మహారథుల సమక్షంలో టైలర్స్డే వేడుకలను నగరంలోని స్థానిక రామలింగాపురం మినీబైపాస్లోని జిపిఆర్ గ్రాండ్లో ఉదయం 10 గంటలకు అట్టహాసంగా నిర్వహించనున్నామనిపేర్కొన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో ప్రకృతి విలయతాండవం చేసి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో సుమారు 500మంది పైగా ప్రజలకు ఒక్కొక్కరికి రూ. 50వేల విలువచేసే సహాయకాలు పంపిణీ చేయటం జరిగిందని గుర్తుచేశారు. టైలర్స్డే వేడుకల సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేయటం జరిగిందని, ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను నిర వ్హించనున్నామన్నారు. నగర అసోసియేషన్ అధ్యక్షులు గులాం ఖాదర్ మాట్లాడుతు నూతన కటిమీలో మరి కొంత మందిని ఎంపిక చేయ్యాల్సి ఉందన్నారు. 28న ఉదయం 8 గంటలకు స్థానిక రిడ్ జ్ సెంటర్లో జెండా ఆవిష్కరణ ఉంటుందని, 10 గంటలకు జిపిఆర్ గ్రాండ్లో సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెండి శ్రీనివాసులు రెడ్డి, వక్స్భోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరలు పాల్గొననున్నారని అందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి షేక్.బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసులు, నగరకమిటీ సభ్యులు బాబు,కరీం, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణలతో మారుమోగిన బుగ్గేశ్వర స్వామి ఆలయం

అకిలివలస(రాపూరు),ఫిబ్రవరి26ప్రభాతవార్త : మండలంలోని అకిలివలస గ్రామ సమీపంలోని అడవులలో వున్న బుగ్గేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం పెద్ద ఎత్తున వచ్చిన శివ భక్తుల శివ నామ స్మరణలతో మోగిపోయింది. ఇందులో బాగంగా ఉదయం ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో తాత్కాలిక శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఈ శివ లింగానికి పాలు, పెరుగు, నెయ్యి,తేనే.పంచదార వంటి పంచామృతాలతో పాటు, స్వచ్ఛమైన గంగ నీరు, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో పాటు,పసుపు,కుంకుమ,విభూదితో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహిం చారు.అనంతరం పెద్ద ఎత్తున మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి 8 గంటలకు శివ పార్వతుల కళ్యాణమహోత్సవాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు, రాత్రి 9 గంటలకు స్వామి వారి పందు సేవ నిర్వహించారు, రాత్రి 12 గంటలకు స్వామి వారి లింగోద్భవ అభిషేకాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి వారి ధర్మపత్ని సంపూర్ణమ్మ, రాపూరు సోసైటీ మాజీ చైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి,వెంకటరమణమ్మ దంపతులు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ యువనాయకులు చెన్ను అశోక్ రెడ్డి,మాళవిక దంపతులు,పెంచలకోన దేవస్థానం ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు సీతారామయ్య స్వామి, రాజ్యలక్ష్మీ దంపతులు, అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,వాణి దంపతులు పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,వాణి దంపతులు,తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోండ్లపూడి రాఘవ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,డాక్టర్ వంకివోలు వంశీ రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పెంచలకోన దేవస్థానం ఆలయ అర్చకులు శశి స్వామి, సాయి స్వామి,నాగరాజు స్వామి తదితరులు పూజా కార్యక్రమాలు నిర్విహించారు.

రిటైర్డ్ పీఈటీ కాంతమ్మ మృతి

కోవూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఎంతోమంది విద్యార్థులను మంచి మార్గంలో పయనింపజేసి వారి అభివృద్ధికి బాటలు వేసిన రిటైర్డ్ పీఈటీ వి. కాంతమ్మ (82) బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈ మేరకు ఆమె దగ్గర చదువు చెప్పించుకున్న విద్యార్థులు పెద్ద ఎత్తున ఆ మె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాశివరాత్రి రోజున ఆమె శివైక్యం చెందారు.

ఆధిలక్ష్మీ దేవికి బంగారు లక్ష్మీదేవి కాసుల హారం బహుకరణ

పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి26ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ ఆదిలక్ష్మీ,శ్రీ చెంచులక్ష్మీ అమ్మ వార్లకు బుదవారం 39 గ్రాముల బరువు గల బంగారు లక్ష్మీ దేవి కాసుల హారాన్ని బహుకరించారు. శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, లింగాలవలస గ్రామవాస్తవ్యులు గురబెల్లి లక్ష్మీ నారాయణ వారి ధర్మపత్ని చైతన్యలు ఈ హారాన్ని శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు,శ్రీ చెంచులక్ష్మీ అమ్మవార్లకు అలంకరణ నిమిత్తం కార్యలయ సిబ్బంది వెంకటసుబ్బయ్య,అర్చక స్వామి గుండ్లూరు వెంకట బాలజీల చేతుల మీదుగా దేవస్థానానికి ఆందజేశారు.

గండూరుపల్లి వద్ద 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

..టాస్క్ఫోర్స్ ఆదుపులో 4గురు నిందితులు,రెండు బైక్లు

గండూరుపల్లి(రాపూరు),ఫిబ్రవరి26 ప్రభాత వార్త : రాపూరు మండలంలోని గిలకపాడు పంచాయితీ పరిధిలోని గండూరుపల్లి గ్రామం వద్ద తిరుపతి ఎర్రచందనం టాస్క్ఫోర్స్ అధికారులు నిర్వహించిన దాడులలో బుద వారం 12 ఎర్రచందనం దుంగలతో